మంత్రిని కలిసిన గంటా గురువారెడ్డి

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మాత్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను శుక్రవారం పెద్దదోర్నాల మండల వైకాపా కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి తన బాబాయ్ గంటా గురువారెడ్డితో కలిసి పరామర్శించారు. మంత్రి సురేష్ హైదరాబాదు యశోద ఆసుపత్రిలో మోకాలికి శస్త్ర చికిత్సలు విజయవంతముగా, జరిగి డిశ్చార్జ్ అయ్యారు. మంత్రి నివాసములో కలిసిన వైకాపా మండలకన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి ఆయన బాబాయ్ ఘంటా గురువారెడ్డిలు మంత్రి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. త్వరలో కోలుకోవాలని ఆకాంక్షించారు.

విశాలాంధ్ర
ప్రకాశం, బాపట్ల జిల్లాలు

'కిట్స్'లో వర్క్ షాప్

విశాలాంధ్ర-మార్కాపురం : స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ విభాగపు నాలుగో సంవత్సరపు విద్యార్థులకు ఏపీ ఎస్ఎస్‌డిసి వారి ఆధ్వర్యంలో ప్రొడక్షన్ డిజైన్ మరియు డ్రాఫ్టింగ్ బై క్యాటియాపై ఆరు రోజుల పాటు జరిగిన వర్క్ షాప్ గురువారం ముగిసింది. కళాశాల సెక్రటరి, కరస్పాండెంట్ అన్నా కృష్ణ చైతన్య మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులకు తమ కళాశాల అందించేందుకు ఎప్పుడు అగ్రభాగాన వుంటుందని అన్నారు. ఈ వర్క్ షాప్‌కు ఏపీఎస్ ఎస్ డీసీ సీనియర్ ట్రైనర్ ఎంఎస్ సుమోహన వ్యవహరించారు. ఈ వర్క్ షాప్‌లో విద్యార్థులు 6 రోజులు పాటు వివిధ అంశాల గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది. మెకానికల్ విభాగపతి పివి అనిల్ కుమార్ మాట్లాడుతూ ఇటువంటి ఉద్యోగ నైపుణ్య వర్క్ షాప్ నిర్వహిస్తున్నటువంటి ఏపీఎస్ ఎస్‌డీసీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

వాటర్ ట్రైల్‌రన్

విశాలాంధ్ర - శింగరాయకొండ : జలజీవన్ మిషన్‌లో భాగంగా ఇంటింటికి ఉచిత నీటి కుళాయి పనులు ఆలశ్యం అవుతున్న కారణంపై ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో చర్చించిన శింగరాయకొండ సర్పంచ్ తాటిపర్తి వనజ, పనులు పునరుద్దరించేలా చొరవ చూపారు.బాలయోగినగర్‌లో ఇంటిఇంటికీ ఉచిత కుళాయి అందించే క్రమంలో భాగంగా శుక్రవారం ట్రయిల్ రన్ నిర్వహించారు. పనిని వేగవంతం చేయడంలో కృషి చేసిన ఆర్ డబ్ల్యుఎస్ అధికారులను సర్పంచ్ అభినందించారు. ఈకార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ కిషోర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ పద్మజ, సుబానీ, సుబ్బారావు, చొప్పర వెంకన్న, ప్రసాద్, నరసింహం, సవలం కోటేశ్వరరావు, ప్రణయ్ కుమార్, మస్తాన్ పాల్గొన్నారు.

అక్రమ తోలకం వాస్తవమే

నిర్ధారించిన హౌసింగ్ ఏఈ

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని ఒమ్మెవరం గ్రామంలో జగనన్న హౌసింగ్ కాలనీకి తోలిన మెరకను అక్రమంగా ఓ నాయకుడు గ్రామంలో రోడ్లకు తోలారు. దీనిపై 'విశాలాంధ్ర'లో ' మట్టిని బొక్కేస్తున్నారు 'శీర్షిక' కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన హౌసింగ్ పీడీ విచారణకు ఆదేశించారు. దీంతో ఏఈ సిబ్బంది లేఅవుట్‌ను పరిశీలించారు. అక్కడి గ్రావెల్‌ను అక్రమంగా తరలించుకుపోయింది వాస్తవమే అని నిర్ధారించారు. 118, 119, 120, ఈ మూడు లేఅవుట్‌లోని నెంబర్లలోని గ్రావెల్‌ను సుమారు 20 ట్రాక్టర్లు తరలించుకుపోయినట్లు గుర్తించారు. దీనిపై నివేదికను పీడీకి అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఆయన సూచన ప్రకారం తదుపరి చర్యలు ఉంటాయన్నారు.

visalandhra విశాలాంధ్ర ఎఫెక్ట్ EFFECT

ఆడపిల్లలు చదువు ఆపకూడదు

- డ్రాపవుట్స్‌ను పూర్తిగా అరికట్టాలి
- కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

విశాలాంధ్ర-సీఎస్‌పురం, పామూరు : ఆడపిల్లలలో డ్రాప్ అవుట్స్‌ను పూర్తిగా అరికట్టాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. పామూరు మండలం మోపాడు గ్రామ సచివాలయాన్ని, సిఎస్‌పురం మండలం కోవిలంపాడు గ్రామ సచివాలయాలను ఆయన శుక్రవారం తనిఖీ చేశారు. సచివాలయంలో దస్త్రాలను నిశితంగా పరిశీలించారు. సచివాలయంలో సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. సచివాలయంలో ఉద్యోగుల విధి నిర్వహణపై ఆరా తీశారు. వారు నిర్వహిస్తున్న దస్త్రాలను తనిఖీ చేశారు. ప్రతి ఆడపిల్లలు వివాహ వయస్సు వచ్చేవరకు కచ్చితంగా చదువుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. సచివాలయాల సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. డ్రాప్స్ నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలను చైతన్య పరచాలని ఆయన ఆదేశించారు. ఇందుకోసం సచివాలయాల స్థాయిలో వాలంటీర్ల ద్వారా సర్వే చేపట్టాలన్నారు. గ్రామాలలో భూ సమస్యలన్నింటిని పరిష్కరించాలని సచివాలయాల సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గ్రామాలలో పేద ప్రజలందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని, పక్కా గృహాలు మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి సచివాలయం నుంచి రోజు 25 సేవలు ప్రజలకు అందించాలని, నెలలో 700 సేవలు అందే అందేలా చూడాలన్నారు. శాసన మండలి ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల నమోదు పక్కాగా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. కోవిలం పాడు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ సచివాలయం భవనాన్ని పరిశీలించారు. రెండేళ్ల నుంచి పూర్తి కాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. భవన నిర్మాణ పనులు వేగంగా చేపట్టాలన్నారు. కోవిలం పాడులో 42 కుటుంబాలు నివాసముంటున్నప్పటికీ పట్టాలు ఇవ్వకపోవడంపై కాలనీవాసులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఆ గ్రామంలో జలజీవన్ మిషన్ కింద రూ.ఐదు లక్షల నిధులతో చేపడుతున్న పానాలపై వివరాలు అడిగి తెలుసు కున్నారు. నెహ్రూ యువ కేంద్రం ద్వారా యూత్ క్లబ్‌లు ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. నాడు-నేడు అభివృద్ధి పనులు నాణ్యత ప్రమా ణాలతో వేగంగా చేపట్టాలని కలెక్టర్ హెచ్చ రించారు. సిఎస్‌పురం మండలం శీలంవారిపల్లె కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.65.19 లక్షలతో చేపట్టిన పనులు పరిశీలించారు. నాణ్యతలో రాజీ పడరాదని ఆయన చెప్పారు. ఆయన వెంట కనిగిరి ఆర్‌డిఓ సందీప్ కుమార్, తహసీల్దార్ ఏ బాల కిషోర్ ఉన్నారు.

సురక్షిత తాగునీరు అందిస్తాం

కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

విశాలాంధ్ర-టంగుటూరు : ప్రజలకు సురక్షితమైన తాగు నీటిని సరఫరా చేయడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని ఉద్దేశం అని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ చెప్పారు. టంగుటూరు మండలం జయవరం గ్రామాన్ని ఆయన శుక్రవారం పరిశీలించారు. జల జీవన్ మిషన్ పథకం కింద నూరు శాతం ఇంటింటికి కొళాయి కనెక్షన్ల ఏర్పాటును ఆయన పరిశీలించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడారు. ఇంటింటికి తాగునీటి కొళాయిలను అన్ని గ్రామాలలో ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రజల సహకారంతో తాగునీటి పథకాన్ని సమర్థంగా నడుపుకోవాలని ఆయన సూచించారు. ప్రజలకు సరఫరా చేసే తాగునీటిని పరీక్షించడానికి ప్రతి సచివాలయ సిబ్బందికి ప్రత్యేక పరీక్షా కిట్లు పంపిణీ చేశామన్నారు. ప్రజల ఆరోగ్యం పదిలంగా ఉండడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. గ్రామానికి అవసరమైన తాగునీరు అందిస్తున్నామని వివరించారు. 2020-24 సంవత్సరం నాటికి ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్లతో సురక్షిత నీరు సరఫరా చేయడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. భావితరాలకు మంచి పర్యావరణాన్ని అందించడానికి జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం సమర్థంగా చేపడుతుందన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే మీ ఆరోగ్యం పదిలంగా ఉంటుందన్నారు. ఇందుకోసం అన్ని గ్రామాలలో చెత్త సంపద కేంద్రాలను ప్రభుత్వం నిర్మిస్తుందన్నారు. ప్రతి ఇంటి వద్ద నుంచి తడి, పొడి చెత్తను వేరు చేసి పర్యావరణ పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు మండల తహసిల్దార్ చిరంజీవి, ఎంపీడీవో అజిత, మండల ప్రత్యేక అధికారి నాగిరెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ పాల్గొన్నారు.

తప్పిన పెను ప్రమాదం

విశాలాంధ్ర-గిద్దలూరు : జాతీయ రహదారిపై విద్యుత్ లైన్ స్తంభం ఒరిగిపోవడంతో తీగలు రోడ్డుకు అడ్డంగా పడటం గమనించిన స్థానికులు వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో ప్రయాణికులకు పెను ప్రమాదం తప్పింది. మండలంలోని క్రిష్ణంశెట్టి పల్లె గ్రామం సమీపంలో నంద్యాల- ఒంగోలు హైవే రోడ్డుపై అడ్డంగా కరెంటు స్తంభం శుక్రవారం ఒరిగిపోవడంతో ప్రమాదవశాత్తు ఎవరికి ఎలాంటి హాని జరగలేదు. అనంతపురం-అమరావతి జాతీయ రహదారి కావడంతో ప్రతి దినం ఎక్కువ సంఖ్యలో వాహనాలు తిరుగుతుంటాయి. రోడ్డుపై వాహనాలు నిలిపివేసి విద్యుత్ మరమ్మతులు చేసిన అనంతరం వాహనాలు పంపించారు. ప్రయాణికులకు 30 నిమిషాల పాటు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే ఈ సంఘటన జరిగిందని స్థానికులు చెబుతున్నారు.

ట్రాఫిక్‌తో విద్యార్థుల ఇక్కట్లు

విశాలాంధ్ర-బల్లికురవ : స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో సాయంత్రం వేళ రోజు రోజుకు ప్రజల ఇబ్బందులు చెప్పుకుంటే తీరేవి కాకుండా ఉన్నాయి.నాలుగు వైపులా ఆక్రమణలతో మూసుకుపోయిన రహదారిలో ఒకవైపు నుండి గ్రానైట్ లారీలు,మరొకవైపు నుండి సుబాబులు ట్రాక్టర్లు,రోడ్లపైకి దుకాణాలు రావడంతో ద్విచక్ర వాహనదారులు రోడ్లపై వాహనాలు నిలిపి దుకాణంలోకి వెళుతున్నారు. మరొకవైపున రోడ్డుకి ఇరువైపులా ప్యాసింజర్ ఆటోలు నిలిపి ఉండటంతో పాద చారుల ఇక్కట్లకు అంతే లేకుండా పోతుంది. శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో స్థానిక ఉన్నత పాఠశాలను వదిలారు. పాఠశాలల విలీనంతో సమీప గ్రామాల్లోని చిన్నారులు సైతం బల్లికురవలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ చిన్నారులు ఈ ట్రాఫిక్ చక్రబంధంలో చిక్కుకున్నారు.నాలుగు వైపులా వాహనాల నడుమ బిక్కుబిక్కుమంటూ రహదారిని దాటుతున్నారు. వీరు రోడ్డును దాటేందుకు ప్రజలు సహకరిస్తున్నారు. కనీసం ఈ సమయంలోనైనా ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించేందుకు పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఆక్రమణలు ఎప్పుడు తొలగిస్తారో మాకు ఈ బాధలు ఏప్పుడు తొలగిపోతాయని అంటూ ప్రజలు షరా మామూలుగానే ప్రభుత్వాన్ని నిందిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి ఆక్రమణలపై చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి.

బిక్కు బిక్కు మంటూ రోడ్డు దాటుతున్న విద్యార్థులు

డెత్ క్లయిమ్ మంజూరు

విశాలాంధ్ర - శింగరాయకొండ : స్థానిక స్టేట్‌బ్యాంకు మేనేజర్ వెంగమాంబ, తమ బ్యాంకు ఖాతాదారు షేక్ షాజహాన్‌కు ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజనద్వారా పొందిన 2లక్షల రూపాయల చెక్కును శుక్రవారం అందచేశారు. షాజహాన్ భర్త జిలానీ ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజనలో సభ్యునిగా ఉన్న కారణంగా, ఆయన మరణానంతరం ఆకుటుంబానికి వచ్చిన రెండులక్షల రూపాయల చెక్కును మేనేజర్ వెంగమాంబ అందచేశారు. ఈపథకం ఎంతో ప్రయోజనకరమైనదని, ప్రజలు ఈవిషయంలో అవగాహన పొంది అతితక్కువ ప్రీమియం ఉన్న జీవితభీమాను పొందాలని కోరారు. ఈకార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది సురేష్, కుమార్, నారాయణస్వామి, వేమా సాయిరాం సిఎస్‌పి నిర్వాహకులు పంతగాని వెంకటేశ్వర్లు ,ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలు వెళ్లి పింఛను పంపిణీ

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురంతకం మండలం నడిగడ్డ గ్రామానికి చెందిన వలంటీర్ గుమ్మా కొండారెడ్డి ఒంగోలు వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు. అదే గ్రామానికి చెందిన కెన్నెబొయిన రాజయ్య కొన్నిరోజుల క్రితం ఆరోగ్యం పరిస్థితి బాగలేక ఒంగోలు వైద్య శాలలో చేరాడు. అతనికి అందాల్సిన వయోవృద్ధుల పెన్షన్ అందించడం కోసం తన సొంత ఖర్చులతో ఒంగోలు వెళ్లి పెన్షన్ ఆదించారు. దీంతో పెన్షన్ అందుకున్న రాజయ్య, అతని కుటుంబ సభ్యులు కొండారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

'డాక్టర్ క్లినిక్స్' ప్రారంభం

హాస్పిటల్‌ని ప్రారంభిస్తున్న వరికూటి అశోక్ బాబు

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలం కే అగ్రహారం గ్రామం నందు శుక్రవారం డాక్టర్ క్లినిక్స్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొండెపి నియోజకవర్గ ఇన్చార్జి వరికూటి అశోక్‌బాబు పాల్గొని క్లినిక్‌ని ప్రారంభించారు. యంకె హెల్త్ పౌడేషన్ వారి డాక్టర్ క్లినిక్ ముఖ్య ఉద్వేషం గ్రామస్తాయిలో యంబిబిస్ డాక్టర్లతో విలువైన వైద్యం అతితక్కువ ఖర్చుతో అందించటమే కాకుండా 24గంటలు అందుబాటులో ఉంటాము అని యంకె హెల్త్ పౌడేషన్ యాజమాన్యం తెలిపారు. ఈ నెల 9వ తేదీ నుంచి రెగ్యులర్‌గా మీ డాక్టర్ క్లినిక్ వారి సేవలు అందించేందుకు అందుబాటులో ఉంటామని తెలియచేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి మండల యువజన నాయకుడు పిల్లి తిరుపతిరెడ్డి సర్పంచులు షేక్ చిన్న మస్తాన్ బడుగు సత్యా కోఆప్షన్ సభ్యులు రసూల్ పాల్గొన్నారు.

ఏపీజీబీ ఆధ్వర్యంలో మెరుగైన సేవలు

విశాలాంధ్ర-మార్కాపురం : ఇతర ప్రభుత్వ రంగ సంస్థల అన్ని బ్యాంకులకన్న ఎక్కువగా తమ ఖాతాదారులకు వడ్డీ రేట్లను ఇవ్వడంతో పాటు మరోవైపు మెరుగైన సేవలు అందిస్తున్నామని కావున ఖాతాదారులు వినియోగించుకోవాలని ఏపీజీబీ ఒంగోలు రీజనల్ మేనేజర్ బి.హేమలత అన్నారు. ఏపీజీబీ అందిస్తున్న సేవలను ప్రజల ముంగిట్లోకి తీసుకెళ్లేందుకు శుక్రవారం సాయంత్రం పట్టణంలో ఆ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏపీజీబీ బ్రాంచి మేనేజర్లు మురళి, సురేష్ కుమార్‌రెడ్డిలతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

పరిహారం చెల్లింపులో జాప్యంపై కలెక్టర్ ఆగ్రహం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : రహదారి విస్తరణలో గృహాన్ని తొలగించి ఐదేళ్లు గడిచినా నేటికీ బాధిత కుటుంబానికి పరిహారం చెల్లించకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఎస్ పురం మండలం సిఎస్ పురం గ్రామ పంచాయతీ ప్రధాన రహదారి వెంట ఉన్న నీటి తొట్లను కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. డ్రై డే- ఫ్రైడే లో భాగంగా రహదారి వెంట గృహాలను ఆయన తనిఖీ చేశారు. రహదారి వెంట ఆదిలక్ష్మి ఇంటి బయట ఉన్న నీటిలో దోమల లార్వాలను ఆయన గుర్తించి అధికారులను మందలించారు. ప్రజలను చైతన్య పరచడంలో నిర్లిప్తత ప్రదర్శిస్తున్నారని ఆయన మండిపడ్డారు. దోమలు వృద్ధి చెందడానికి కారణమైన నీటి నిల్వలు తొలగించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. రహదారి వెంట రేకుల ఇల్లు కనిపిం చడంతో గృహంలోకి వెళ్లి కుటుంబ పరిస్థితిపై ఆయన ఆరా తీశారు. ఆ గ్రహంలో ఆదిలక్ష్మి, ఆమె సోదరి, ఆమె తల్లి ముగ్గురు మహిళలు ఉండడంతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. కూలి పనులు చేసుకుంటేనే ఆ ముగ్గురు మహిళల జీవనం సాగుతుందని చెప్పడంతో ఉపాధి అవకాశాలపై సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. వారికి తక్షణమే పక్కా గృహం మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నీటి నిల్వలు తొలగించడంపై ప్రజలకు అవగాహన కల్పించడం లేదని, సచివాలయాల సిబ్బంది పట్టించు కోవడంలేదని కలెక్టర్ మండిపడ్డారు. విధి నిర్వ హణలో నిర్లక్ష్యంగా ఉంటే ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో నిరుపేదలను పట్టించు కోకుండా అధికారులు ఎలా పని చేస్తున్నారని కలెక్టర్ ఆసహనం వ్యక్తం చేశారు. దేవాలయం వీధిలో ప్రధాన రహదారి వెంట శిథిలమైన భవనంలోనే 85 ఏళ్ల వృద్ధురాలైన తల్లి, నేను నివాసం ఉంటున్నామని అనారోగ్యంతో బాధపడుతున్న కొల్లు వెంకట సుబ్బయ్య కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. రహదారి విస్తరణలో ఐదేళ్ల క్రితం గృహాన్ని సగం వరకు తొలగించారని, ఇంతవరకు పరిహారం అందించలేదని కలెక్టర్‌కు విన్నవించారు. అనారోగ్యంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, న్యాయం చేయాలంటూ కలెక్టర్‌ను వేడు కున్నారు. ఆర్థిక సహాయం చేసే అంశంపై ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఆయన వెంట కనిగిరి ఆర్‌డిఓ సందీప్ కుమార్ ఉన్నారు.

INTHE COURT OF THE XII ADDL DISTRICT JUDGE AT VIJAYAWADA
A.S No:79/2013
Between:- S.V Maruthi Ram ..... Appellant
And
1. Boppineed Suresh Kumar & others. ....Respondents
To,
R3: Pulugu Suresh, S/o late Surya Narayana, Hindu, Aged 40 years.
R4 : Pulugu Anitha, D/o late Surya Narayana, Hindu, aged 32 years.
R5: Pulugu Latha, D/o late Surya Narayana, Hindu, aged 30years R/o D.No:13-38, Sanjavaiah Nagar, Addanki, Prakasam district Pincode 523201.(being LRS & decesed Smt pulugu Koteswaramma are added as Respondent 3 to 5 as for Orders in IA 1365/2016 dt. 26-04-2017)
పైన చెప్పబడిన రెస్పాండెంట్స్ 3వ నుండి 5వ వార్ల కు కోర్టు నుండి సమన్లు పంపినను తీసుకొనకుండా నిరాకరించుచున్నాందుకునూ, సరియైన అడ్రసు కాదని ఎండార్సు మెంటు పంపుచున్నందునూ, సదరు కోర్టు వారు ఈ దిన పత్రిక ద్వారా పబ్లిక్ నోటీసు పంపమని ఆర్డరు వేసినందున ఈ నోటీసు ప్రకటన యివ్వబడినది. కావున పైన చెప్పబడిన రెస్పాండెంట్లు 3వ నుండి 5వ వరకు పై చెప్పబడిన పిటీషన్లు విచారణలో మీ హాజరు నిమిత్తం 30-11-2022వ తేది వాయిదా అయి ఉన్నది. మీకు అభ్యంతరములున్నచో ది. 30-11-2022 వ ఉదయం గం॥10-30 ని॥లకు మీరు గాని మీ తరుపున న్యాయవాది గారు గానీ పై కోర్టువారి యెదుట హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షముగా తీర్మానం జరుగునని యిందు మూలంగా తెలియజేయడమైనది.
శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం
వాయిదా తేది : 30-11-2022
ఇట్లు
కె. శ్రీరామ మూర్తి , న్యాయవాది,
విజయవాడ-3 ఫోన్: 9246473270

ఆశాజనకంగా బంతిపూల సాగు

బంతి పూల తోట

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలో పలు గ్రామాల రైతులు బంతిపూల తోటల సాగు పట్ల ఆసక్తిని కనబరుస్తున్నారు. సాధారణ పంటలు నష్టాలు రావడంతో రైతులు పూల తోట లు కూరగాయల సాగు వైపు మొగ్గు చూపుతున్నారు. మండలంలోని కమ్మవారిపాలెం, వేముల, పసుపుగల్లు, ఉల్లగల్లు, పులిపాడు, ఈదర, భీమవరం, పూరిమెట్ల, ఉమా మహేశ్వరపురం, సుంకరవారిపాలెం, నూజిల్లపల్లి, బట్లపల్లి, మారెళ్ళ, ముండ్లమూరు తదితర గ్రామాలలో రైతులు బంతిపూల తోటల సాగు చేశారు. ప్రస్తుతం బంతిపూల తోటలు బాగా పెరిగి పూలు విస్తారంగా పూసాయి. ఎకరం బంతి పూల తోట సాగుచేసిన రైతులకు రూ 70వేల నుండి 90 వేలవరకు లాభాలు వస్తాయని రైతులు తెలుపుతున్నారు. ఎకరా దుక్కి 1200 రూ.నాలుగు కట్ల బలం ముందు 5600 రూ.గొర్రు మూడు సార్లు1200 రూ.మొక్కల కూలి1000 రూ ఎకరానికి 7వేల మొక్కలు. పురుగు మందులు 2800 రూ. మొక్క ఖరీదు 3.50 పైసలు లెక్కన 24500 రూ.40 రోజులకు కాపుకు వస్తుంది. క్వింటా పూలు నాలుగువేల నుండి 5 వేల వరకు మార్కెట్ నడుస్తోందని రైతు కొదపాల చిన బ్రహ్మారెడ్డి తెలిపారు. ప్రస్తుతం కార్తీక మాసం కావడంతో దీనికి తోడు అయ్యప్ప భక్తులు మాలధారులు దీక్షలు చేపట్టడంతో బంతి పూలకు బాగా డిమాండ్ ఏర్పడింది. అయితే ఈ మధ్య కురుస్తున్న వర్షాలకు బంతిపూల తోటలో బాగా దిగుబడితో ఉండడంతో నేలకు వరిగిపోయాయి. వర్షాలు తగ్గితే మార్కెట్లో మంచి ధర ఉండటం వల్ల లాభాలు వస్తాయని రైతులు ఆశ భావం వ్యక్తం చేస్తున్నారు.

అవినీతి రహిత సమాజానికి కృషి చేద్దాం

విశాలాంధ్ర-చీరాల : అవినీతి రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఏసీబీ డీఎస్పీ ప్రతాప్ కుమార్ అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ భవనంలో శుక్రవారం వివిధ శాఖల అధికారులు, ప్రజలతో అవినీతి నిరోధక అవగాహన సదస్సును నిర్వహించారు. ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ కొర్కెలను అదుపులో ఉంచుకుని అవినీతికి తావివ్వకుండా అధికారులు ప్రజలకు నిస్వార్థంగా సేవల చేయాలని అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని ఈ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎవరైన అధికారులు తమ పనులకు లంచం అడిగితే తమ దృష్టికి తీసుకురావాలని, అవినీతి నిర్మూలనకు నిరక్షరాస్యుల కంటే అక్షరాస్యులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అవినీతికి తావి వ్వకుండా స్వచ్ఛంగా ఆయా శాఖ అధికారులు కూడా పనిచేయాలని సూచించారు. ఈ కార్య క్రమంలో ఏసీబీ పోలీసులు అపర్ణ, శ్రీనివాస్, శేషుబాబు, విద్యుత్తుశాఖ డీఈ సూర్యప్రకాష్, పోలీసులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్,
కొసమట్టం సిటీ సెంటర్, ఫ్లోర్ నెం. 4 అండ్ 5,
టి.వి. రోడ్డు, కొట్టయమ్, కేరళ-686001

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్.,

ఇందుమూలముగా మీకు తెలియజేయడమేమనగా ఇక్కడ కొసమట్టం ఫైనాన్స్‌లో బంగారం మీద ఋణం, వడ్డీ కట్టక గడువు సమయం మించిపోయిన బంగారము క్రింద తెలుపబడిన జి.యల్.నెంబర్ల ప్రకారం బహిరంగంగా వేలం వేయుచున్నాము. ఈ వివరములు ముందే మేము మీకు రిజిష్టరు లెటర్స్ ద్వారా తెలిపియున్నాము. ఇదే వివరాలు ఏదైనా బ్రాంచిలో వేలము వేయుచున్నామో అదే బ్రాంచిలో జి.యల్.నెంబర్ల ప్రకారం నోటీసు బోర్డులో పెట్టడం జరిగింది.

బంగారం వేలం వేయు స్థలం : వేలం వేయు బంగారం వివరములు :

ప్రకాశం జిల్లా : కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం. 9-416/419, 1వ అంతస్తు, ఎన్ఆర్‌టి రోడ్, ఎపిఎస్ఆర్‌టిసి బస్టాండ్, అద్దంకి, ప్రకాశం జిల్లా, ఎ.పి. ఫోన్: 08593-22322, **తేది: 17-11-2022 ఉదయం 9:30 గంటలకు**

అద్దంకి: 8193 8238 8264 8267 8272 8295 8308 8336 8342 8352 8356 8363 8371 8391 8405 8406 8407 8409 8414 8421 8423 8441 8446 8450 8472 8478 8488 8497 8509 8525 8542 8543 8572 8573 8594 8611 8612 8620 8643 8648 8660 8670 8675 8700 8713 8747 8750 8759 8773 8775 8789 8790 8791 8793 8797 8819 8831 8836 8839 8840 8843 8863 8872 8874 8898 8909 8911. **కందుకూరు:** 1485 1582 1612 1617 1661 1666 1669 1671 1712 1718 1721 1741 1742 1749 1751 1755 1768 1788 1796 1824 1826 1830 1835 1858 1873 1874 1877 1880 1896 1915 1920 1923 1931 1932 1974 1975 1989. **మార్కాపూర్:** 5948 6270 6358 6363 6480 6481 6784 6787 6802 6803 6808 6865 6874 6879 6892 6901 6926 6937 6938 6949 6968 6974 6983 6985 6987 7032 7033 7076 7077 7080 7113 7126 7131 7135 7137 7147 7162 7174 7177 7179 7195 7198 7223 7229 7270 7271 7292 7319 7343 7344 7380 7381 7403 7404 7406 7409 7410 7415 7423. **ఒంగోలు:** 4610 4778 4825 5366 5386 5399 5402 5412 5445 5452 5464 5483 5484 5496 5526 5528 5550 5564 5577 5580 5582 5583 5588 5589 5592 5599 5602 5613 5616 5624 5625 5668 5683 5686 5708 5716 5718 5721 5726 5732 5738 5756 5780 5783 5787 5796 5798 5799 5802 5810. ఒంగోలు-2: 2780 2831 2885 6812 7024 7237 7253 7268 7276 7314 7362 7363 7401 7418 7431 7475 7495 7507 7528 7530 7572 7602 7622 7627 7675 7678 7701 7772 7773 7774 7775 7777 7789 7792 7800 7815 7830 7847 7865 7867 7885 7892 7934 7937 7938 7939.

నోట్: 1) వేలంలో పాల్గొనదలచినారు రూ. 1,00,000/- కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్ పేరుపైన ఆర్‌టిజిఎస్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ఉ. 11. గం. లోపు డబ్బు డిపాజిట్ చేయాలి. వేలం తరువాత ఎవరు డిపాజిట్ చేస్తారో వారికి డబ్బు వెనక్కి ఇవ్వబడును. (2) వేలానికి వచ్చినవారు గుర్తింపు కార్డు, లే రెసిడెన్స్ ప్రూఫ్ కచ్చితంగా తీసుకుని రావాలి. లిస్ట్‌లో వున్న మొత్తం బంగారం చెప్పినరోజు వేలం వెయ్యకపోతే మరుసటి రోజు ఆఫీసు పనిచేయు వేళల్లో బంగారు వేలం వేయుటానికి, వేలం సమయాన్ని ఎటువంటి నోటీసు ఇవ్వకుండా మార్చడానికి మా కంపెనీకి పూర్తి అధికారం ఉంది. వేలంలో బంగారం తీసుకున్న వారు 5 శాతం అదేరోజు కట్టాలి. ఒక వారం రోజులలో మిగతా నగదు కట్టి బంగారం తీసుకుని వెళ్ళాలి. తేది, స్థలం మార్చుటకు కంపెని వారికి సర్వహక్కులు కలవు. పూర్తి వివరాల కోసం 16-11-2022 వ తేదీ లోపు సంప్రదించగలరు. ఫోన్ : 0866-2435456.

తేది: 05-11-2022 విజయవాడ. అథరైజ్డ్ ఆఫీసర్, కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్.

కుటుంబ కలహాల పరిష్కారానికే ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్

జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

విశాలాంధ్ర-చీరాల : కుటుంబ కలహాల పరిష్కారం కోసం ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ ఏర్పాటు చేశామని,క్షణిక ఆవేశంలో తీసుకునే నిర్ణయాల వలన కుటుంబ వ్యవస్థలో తలెత్తే సమస్యలను రాజీ పరచి కుటుంబ సంబంధాలు మెరుగుపరచడమే లక్ష్యంగా ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ పనిచేస్తుందని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. చీరాల సబ్ డివిజన్ పరిధిలోని రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో శుక్రవారం ఉదయం ఫ్యామిలీ కౌన్సిల్ సెంటర్ ను జిల్లా ఎస్పీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ క్షణిక ఆవేశంలో కలిగే కలహాల వలన ఎంతో విలువైన జీవితం దుర్భర స్థితికి చేరుకుంటుందని, క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాల వలన కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నం అవుతుందని, ఈ తరహాలో తలెత్తే సమస్యలను అధిగమించేందుకే ఫ్యామిలీ కౌన్సిల్ సెంటర్ పనిచేస్తుందని అన్నారు. కుటుంబ సభ్యులు ఇరువురు పంతాలు విడనాడి ప్రశాంత వాతావరణంలో మెలగాలని, ఆవేశంలో తీసుకునే నిర్ణయాలు సరైనవి కాదని తెలియచెప్పేందుకే ఫ్యామిలీ కౌన్సిల్ సెంటర్ పనిచేస్తుందని,ఫ్యామిలీ కౌన్సిల్ సెంటర్లో కుటుంబ వ్యవహారాలపై నిష్ణాతులైన ఇద్దరు న్యాయ సలహాదారులు,చట్టాలపై అవగాహన కలిగిన మాజీ పోలీస్ అధికారి,ఆరోగ్య సమస్యలతో తలెత్తే వివాదాలను నివృత్తి చేసేందుకు అనుభవం కలిగిన వైద్యాధికారి, ప్రస్తుతం స్టేషన్లో విధులు నిర్వహించే పోలీస్ అధికారి ఫ్యామిలీ కౌన్సిల్ సెంటర్లో అందుబాటులో ఉంటారని అన్నారు. వారంలో రెండు రోజులు ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ సభ్యులు చీరాల సబ్ డివిజన్ పరిదిలోని పోలీస్ స్టేషన్ లలో కుటుంబ తగాదాలకు సంబంధించిన పిటిషన్‌లకు ఇరుపక్షాల వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తారని దీని ద్వారా క్షణిక ఆవేశంలో తీసుకునే నిర్ణయాల వలన కుటుంబ వ్యవస్థలో తలెత్తే సమస్యలను రాజీ పరచి కుటుంబ సంబంధాలు మెరుగుపరచవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ పి.శ్రీకాంత్, డిసిఆర్‌బి డిఎస్పి, జి లక్ష్మయ్య, బాపట్ల స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఏ శ్రీనివాస్, చీరాల రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జి సోమ శేఖర్, కౌన్సిలింగ్ సెంటర్ కమిటీ సభ్యులు డాక్టర్ సుభాషిని, అడ్వకేట్ దేవ కరుణ కుమారి, నల్లూరి బ్రహ్మం, ఇతర కమిటీ సభ్యులు, చీరాల సబ్ డివిజన్ పరిధిలోని ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

అధికారులు పనితీరు మార్చుకోవాలి

రికార్డులు పరిశీలిస్తున్న జెడ్పీ సీఈఓ జాలిరెడ్డి

విశాలాంధ్ర-మద్దిపాడు : అధికారులు సమయపాలన పాటిస్తూ సక్రమమైన విధానాల్లో విధులు నిర్వహించాలని ప్రజలకు జవాబు దారీగా ఉండాలని జిల్లాపరిషత్ సీఈవో జాలిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మద్దిపాడు, కీర్తిపాడు ఎస్ డబ్ల్యు పిసి మరియు సచివాలయాలను ఆయన పరిశీలించారు. మద్దిపాడు సచివాలయంలో రికార్డులను పరిశీలించి గ్రామస్తులు పెట్టుకున్నటువంటి అర్జీలను సక్రమమైన విధానంలో నమోదు, మరియు పరిష్కారం విషయంలో అధికారుల అలసత్వానికి సచివాలయ సిబ్బందిపై ఆయన మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో మద్దిపాడు పంచాయితీ ఉత్తమ పంచాయతీ గాను యస్‌డబ్ల్యూపీసి నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం ద్వారా అవార్డు అందుకోవడం జరిగింది. అయితే గతంలో గ్రీన్ అంబాసిడర్స్‌గా పనిచేసినటువంటి వర్కర్స్‌కి సగంపైగా జీతాలు సకాలంలో చెల్లించక పోవడంతో గ్రామంలో చెత్తను సేకరించే పని కూడా అటకెక్కిన పరిస్థితిని గ్రామస్థులు సీఈఓ ముందు వాపోయారు. యస్‌డబ్ల్యూపీ నిర్వహణలో ఉన్న యంత్రాలు ఒక్కటి కూడా పని చేయకపోవడం షెడ్డు పైభాగం లేచిపోయి ఉండడంతో 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి వెంటనే మిషనరీ బాగు చేయించడం, షెడ్డు పైకప్పు నిర్మాణం చేయించాలని ఎంపీడీవో శ్రీనివాసరావును ఆయన ఆదేశించారు. అనంతరం మండల పరిధిలోని కీర్తిపాడు సచివాలయాన్ని జడ్పీసీఈఓ సందర్శించి అక్కడ రికార్డుల నిర్వహణ సక్రమంగా లేదని గ్రామ సచివాలయ సెక్రటరీ బాలకృష్ణ పనితీరుపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వైశ్రీనివాసరావు పాల్గొన్నారు.

నేటి నుంచి ఉపాధి పనుల ఆడిట్

విశాలాంధ్ర-ముండ్లమూరు : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులకు సంబంధించి 2020 నుండి 2022 వరకు చేపట్టిన ఉపాధి పనులకు సంబంధించి ఆడిట్ నిర్వహణ చేపట్టడం జరుగుతుందని డ్వామా విజిలెన్స్ ఆఫీసర్ జి వెంకటస్వామి తెలిపారు. స్థానిక మండల పరిషత్ సమావేశం హాలులో శుక్రవారం ఏపీఓకే కొండయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మానందరెడ్డి, జడ్పిటిసి తాతపూడి మోజెస్ రత్నంరాజు హాజరైనారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ వెంకటరావు, ఈసీ బి వెంకట ఈశ్వరి దేవి, టెక్నికల్ అసిస్టెంట్లు మాలకొండారెడ్డి, అశోక్, సాలెం సుధాకర్, రూతమ్మ పాల్గొన్నారు.

తెప్పోత్సవం జయప్రదం చేయండి

ఈవో గోలమారి పిలుపు

విశాలాంధ్ర-మార్కాపురం : ఈ నెల 5వ తేదీ శనివారం సాయంత్రం 5 గంటలకు మార్కాపురం పట్టణంలోని కోనేరులో జరుగు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి తెప్పోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆలయ కార్యనిర్వాహణాధికారి గోలమారి శ్రీనివాసులురెడ్డి భక్తులకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ శనివారం సాయంత్రం ఐదు గంటలకు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి రంగనాయకస్వామి అలంకారంలో తెప్పపై కోనేరులో స్వామి వారు విహరించనున్నారని అన్నారు. కావున భక్తులు సంయమనంతో తేప్పోత్సవాన్ని తిలకించాలని ఈవో జి శ్రీనివాసరెడ్డి కోరారు.

ఏజీపీగా కంది నారాయణరెడ్డి

విశాలాంధ్ర-మార్కాపురం : మార్కాపురం జూనియర్, సీనియర్, జిల్లా కోర్టులకు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజీపీ)గా పట్టణానికి చెందిన కంది నారాయణరెడ్డి నియమితులయ్యారు. న్యాయ శాఖ నుండి గురువారం ఆయనకు ఉత్తర్వులు అందాయి. నారాయణరెడ్డి ఏజిపిగా మూడు సంవత్సరాల పాటు కొనసాగుతారు. కంది మాట్లాడుతూ తనకు ఏజీపీ బాధ్యతలు చేపట్ట డానికి అవకాశం కల్పించిన ఎమ్మెల్యే కెపి నాగార్జునరెడ్డి, నియోజకవర్గ వైసీపీ యువ నేత కుందురు క్రిష్ణమోహన్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

టీడీపీ నాయకురాలు సుశీలమ్మ మృతి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని హనుమంతపురం పంచాయతీలో గల ఎస్సీ కాలనీలో బూత్ కమిటీ కన్వీనర్ సతీమణి సుశీలమ్మ హార్ట్ స్ట్రోక్‌తో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, మండల తెలుగుదేశం నాయకులు కందుల వెంకట సుబ్బారెడ్డి, రెడ్డెం తిరుపతిరెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య, గాయం రామిరెడ్డిలు కలసి సుశీలమ్మ ప్రార్థివ దేహానికి పూలదండ వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు మండల తెలుగుదేశం పార్టీ తరపున సానుభూతి తెలియ జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హను మంతాపురం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటేశ్వర్లు, నాగూరు, కోటయ్య, దేవసహాయం, రూబేను, దేవదాసు, సుబ్బు, బాబురావు పాల్గొన్నారు.

రైతులకు మద్దతు ధర అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ గోలమారి

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : మార్కెట్ యార్డుల్లో రైతులకు మద్దతు ధర అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఏఎంసీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఉదయం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారుల నిర్దేశాలకు అనుగుణంగా రైతులు పత్తిని మార్కెట్ యార్డుకు తెచ్చుకొని విక్రయించుకోవాలన్నారు. మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతాంగ ప్రయోజనాల కోసమే జగనన్న ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం దేవస్థాన ట్రస్ట్ బోర్డ్ సభ్యురాలు డాక్టర్ సిహెచ్. కనకదుర్గ, ఏఎంసి వైస్ చైర్మన్ మొగుళ్ళూరి మల్లికార్జున్ రావు, వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు బొగ్గ రవిచెన్నారెడ్డి, మండల వ్యవసాయశాఖ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు, ఏఎంసి కార్యదర్శి కోటేశ్వరరావు, సీసీఐ బయ్యర్ ఎం.రాఘవ, ఏఎంసీ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

నవరత్నాల జపం తప్ప అభివృద్ధి శూన్యం

గిద్దలూరు టీడీపీ ఇన్‌చార్జ్ ముత్తుముల

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని ఎడమకల్లు పంచాయతీలోని నర్సింహునిపల్లె గ్రామంలో స్థానిక టీడీపీ నాయకులు నిర్వహించిన గ్రామ కమిటీ సమావేశానికి గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టీడీపీ శ్రేణులతో వారు మాట్లాడుతూ ఈ మూడేళ్ళ వైసీపీ పాలనలో నవరత్నాల జపం తప్ప గ్రామాల్లో అభివృద్ధి శూన్యం అని ప్రభుత్వాన్ని ప్రశ్నించే బీసి నేతలను అక్రమ అరెస్టులు చేయటం తప్ప ప్రజా సంక్షేమం ఎక్కడ జరగటం లేదని వైసీపీ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలనీ టీడీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆలమూరి పెద్ద సంజీవరెడ్డి, బద్రి నాగేశ్వరరెడ్డి, బొంత నారాయణరెడ్డి, బొంత వెంకటరెడ్డి, సుబ్రహ్మణ్యం, బత్తుల శ్రీనివాస గౌడ్, గడ్డం రంగారెడ్డి, బద్రి లక్ష్మీ రంగారెడ్డి, బద్రి బాలకృష్ణారెడ్డి, గుడిమెల్ల రామాంజనేయులు, గొడి ఓబులరెడ్డి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బిజ్జల తిరుమలరెడ్డి, రాష్ట్ర రైతు కార్యదర్శి వివి రాఘవరెడ్డి, ఎస్సి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు గుర్రం దానియేలు, ఎంబీసీ రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు వెంకయ్యనాయుడు ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయండి

మాట్లాడుతున్న దామచర్ల జనార్ధన్

విశాలాంధ్ర-ఒంగోలు : ఈనెల 5న నిర్వహించే మాజీ ఉపరాష్ట్ర పతి వెంకయ్యనాయుడు ఆత్మీయ సమవేశంను జయప్రదం చేయాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు పిలుపునిచ్చారు. ఒంగోలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం(ఎన్టీఆర్ భవన్)నందు క్లస్టర్స్ ఇంచార్జిలు, యూనిట్స్ ఇంచార్జిలు, బూత్ ఇంచార్జిలు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయుకులకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశంలో ఒంగోలు టీడీపీ ఇంచార్జి దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ శనివారం మాజీ రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు ఆత్మీయ సమావేశానికి ప్రతి ఒక్కరు సాయంత్రం 4గ'లకు మౌర్య హోటల్ నుండి అద్దంకి బస్టాండ్ మీదగా ఎ1 ఫంక్షన్ హాల్ వరకు ప్రతి ఒక్కరు ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరడం జరిగినది. అదేవిధంగా యూనిట్ ఇంచార్జిలకు, బూత్ ఇంచార్జిల గురించి మాట్లాడుతూ మీ పరిధిలోని ఓటర్స్ సర్వే కార్యక్రమం కూడా త్వరగా పూర్తి చేయాలనీ కోరడం జరిగినది. టౌన్ పార్టీ అధ్యక్షుడు కొఠారి నాగేశ్వరరావు, మంత్రి శ్రీనివాసరావు, వై.వీ సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, గంగాధర్, కామేపల్లి శ్రీనివాసరావు, కపిల్ భాష, బందారు మదన్, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ ఇంచార్జీలు, అనుబంధ సంఘాల అధ్యక్షులు పాల్గొనడం జరిగింది.

విద్యుత్ వాహనాల వినియోగంపై ఎస్టిమేట్స్ కమిటీ సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ మాగుంట

విశాలాంధ్ర-ఒంగోలు : అధ్యయన సందర్శన కార్యక్రమంలో భాగంగా పార్లమెంటరీ ఎస్టిమేట్స్ కమిటీ సభ్యులతో కలసి ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి విద్యుత్ వాహనాల పాలసీ అంశాలపై శుక్రవారం హైదరాబాదులో బంజారా హిల్స్ లో, తాజ్ హోటల్‌లో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భారీ పరిశ్రమల శాఖ ప్రతినిధులతో జరిపిన చర్చలలో మాగుంట మాట్లాడుతూ ఆయిల్ వాహనాలకు బదులుగా విద్యుత్ వాహనాలు అనగా ద్విచక్ర, త్రిచక్ర, కార్లు, బస్సులు వినియోగించిన యెడల కాలుష్య నివారణతోపాటు ఖర్చు కూడా గణనీయంగా తగ్గుతుందని, విద్యుత్ వాహనాల తయారీ కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు గణనీయ ప్రోత్సహకాలు ఇస్తున్నాయని, దీనితోపాటుగా తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అతిపెద్దదైన ప్రజా రవాణా వ్యవస్థలో విద్యుత్ వాహనాలు ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా వున్నదని తెలిపారు. అలాగే వ్యవసాయ విద్యుత్ ట్రాక్టర్లు ఏర్పాటు చేయడం ద్వారా కాలుష్య నివాణతోపాటు రైతుకు ఖర్చుకూడా బాగా తగ్గుతుందని, వీటి వినియోగంలో కావలసిన అన్ని సేవలు మరియు సరిపడా చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటుతోపాటుగా ప్రణాళికా బద్దమైన సేవల ఏర్పాటు చేయుటకు చర్యలు చేపట్టవలసినదిగా కోరారు. తదుపరి హైదరాబాదులో కంచన్ భాగ్ లోని రక్షణ పరిశోధన మరియు దేవలెప్మెంటు లాబరేటరీ క్షేత్రాన్ని సందర్శించి ఆకాష్, బ్రహ్మోస్ క్షిపణులను పరిశీలించారు.

పవన్‌ను ఎదుర్కోలేకే వైసీపీ కుట్రలు

విశాలాంధ్ర-మార్టూరు : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను ప్రజా క్షేత్రంలో ఎదుర్కొనే దమ్ము, ధైర్యం లేక ఆయన మీద హత్య ప్రయత్నానికి పథకం రచించి, దానిని అమలు చేయడానికి తన పెంపుడు కుక్కలను పురిగొల్పిన పులివెందుల పిరికి బిడ్డ జగన్‌రెడ్డి చర్యలను జనసేన పార్టీ మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని మండల అధ్యక్షులు మండల అధ్యక్షులు మండపాటి కిషోర్ అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ హత్యాయత్నానికి రెక్కీ నిర్వహించిన వ్యక్తుల మీద, వాళ్ళ వెనకున్న వారి మీద ఎంక్వైరీ వెయ్యాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ఉప అధ్యక్షులు కొండపల్లి కాశీలింగం, గుత్తి మోహనరావు, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆటో బోల్తా..మహిళ మృతి

విశాలాంధ్ర-రాచర్ల : ఆటో బోల్తా పడి మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని అచ్చంపల్లె క్రాస్ రోడ్డు వద్ద శుక్రవారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే సత్యవోలు గ్రామానికి చెందిన నల్లబోతుల సుబ్బలక్ష్మమ్మ (62) అనే మహిళ కూలీ పనులకోసం ఆటోలో వెళ్తూ లారీని తప్పించపోయి ప్రమాదవశాత్తు బోల్తా పడి మహిళ మృతి చెందింది. ఆమె భర్తకు కూడా స్వల్ప గాయాలు అయి వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతి చెందిన మహిళను పోస్టుమార్టం నిమిత్తం గిద్దలూరు ఏరియా వైద్యశాలకు తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాచర్ల ఎస్సై వి.మహేష్ తెలిపారు.

చెంచమ్మను పరామర్శించిన సత్య

విశాలాంధ్ర-కొండపి : అనారోగ్యంతో బాధపడుతున్న ఈదర చెంచమ్మను శుక్రవారం దామచర్ల సత్య తమ స్వగృహం నందు పరామర్శించారు. వివరాల్లోకి వెళితే కొండపి టీడీపి నేత ఈదర కిరణ్ తల్లి ఈదర చెంచమ్మ అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నట్లు విషయం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య ఆమెను తమ స్వగ్రహం నందు పరామర్శించారు.ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట గొర్రెపాటి రామయ్య, వసంతరావు, నారాయణస్వామి, నరసరాడ్డి, దామా మురళి, ఖాయిషా, శంకర్, రామూర్తి నాయుడు పాల్గొన్నారు.

'ఫ్రైడే డ్రై డే' ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని గొట్లగట్ల గ్రామంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని జిల్లా పంచాయతీ అధికారి జీవీ నారాయణరెడ్డి శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. గ్రామంలో జరుగుతున్న ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలోని లోపాలను గమనించి పంచాయతీ కార్యదర్శి విస్తరణ అధికారులను మందలించారు. అనంతరం గ్రామంలో పర్యటించి ఫ్రైడే డ్రైడే పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు ప్రభలు అన్నారు. అనంతరం చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించారు. వీధుల్లో చెత్త చెదారం లేకుండా చూసుకోవాలన్నారు. ఫ్రైడే డ్రై డే పారిశుద్ధ్య పనుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సర్పంచ్ పిసుకుదేవ్ జెడ్పిటిసి సభ్యుడు ఏడుకొండలు ఎంపీడీవో జనార్ధన్ నాయకులు కాశిరెడ్డి పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ సచివాలయ సిబ్బంది ఆరోగ్య ఆశా కార్యకర్తలు క్లాప్ మిత్రాలు పాల్గొన్నారు.

సీపీఐ సీనియర్ నేత వెంకటరెడ్డి మృతి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్లలోని ఎర్రగడ్డ కాలనీలో సిపిఐ సీనియర్ నాయకుడు గానుగపెంట వెంకట్‌రెడ్డి (91) శుక్రవారం మృతి చెందారు. ఈయన కొంత అనారోగ్యంతో ఉండి కొనకనమిట్లలోని ఆయన స్వగృహం నందు మృతి చెందారు. ఈయనకు భార్య ఇరువురు కుమారులు నలుగురు కుమార్తెలు ఉన్నారు. వెంకట్‌రెడ్డి కొనకనమెట్ల ఉపసర్పంచిగా పనిచేశారు. కామ్రేడ్ గుజ్జులు ఎలమందారెడ్డి మాజీ ఎమ్మెల్యేలు స్థానికొమ్ము కాశిరెడ్డి పూల సుబ్బయ్య కామ్రేడ్ పత్రా ఐజక్‌లతో కలిసి సిపిఐ కార్యక్రమాలు భూ పోరాటాలు ఉద్యమాల్లో పాల్గొన్నారు. వెంకట్‌రెడ్డి మృత దేహం వద్ద సిపిఐ మండల కార్యదర్శి కే కోటేశ్వరరావు, సిపిఐ నాయకులు సిగినం వెంకటేశ్వర్లు, పివి కొండయ్య, సిహెచ్ పెద్ద సిద్దయ్య, పత్రా పిచ్చయ్య, సర్పంచి లక్ష్మీ తిరుపతమ్మ, నాయకులు ఎస్ కొండయ్య నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.

వెంకటస్వామికి నివాళి

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని చీర్వానుప్పలపాడు గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్టా శ్రీరాములు సోదరుడు కట్టా వెంకటస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. పెద్ద కర్మ శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి పాల్గొని వెంకటస్వామి చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించారు. వారితో పాటు మౌర్య మెడికల్స్ అధినేత కొల్లూరి మారుతి అపర్ణ, ఎంపీటీసీ పాద పవన్, వినోదరాయునిపాలెం సర్పంచ్ ఘట్టమనేని అశోక్, కట్టా శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి మైక్ సెట్ బహూకరణ

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మార్కాపురం సాధనడిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కప్పగుంతల మధుసూదన శాస్త్రి శుక్రవారం జరిగిన కార్యక్రమంలో పెద్దదోర్నాల గ్రంథాలయం శాఖకు 7 వేల రూపాయల విలువ చేసే మైక్ సెట్‌ను బహూకరించారు. ఈ మేరకు శుక్రవారం గ్రంథ పాలకుడు వై వెంకటేశ్వరరెడ్డికి అందజేశారు. గ్రంథాలయంలో నిర్వహించే కార్యక్రమాలలో ఎక్కువ సంఖ్యలో పాఠకులు పాల్గొనేటప్పుడు, సభలు, సమావేశాలు నిర్వహించేటప్పుడు ఈ మైక్ సెట్ ద్వారా శబ్దతరంగణి బాగా వినిపించవచ్చని, ఇటువంటి సౌకర్యం కల్పించిన మార్కాపురం శాఖల డిగ్రీ కళాశాలప్రిన్సిపల్ మధుసూదనశాస్త్రిని గ్రంథ పాలకుడు వై వెంకటేశ్వర రెడ్డి అభినందించారు. దాతలు అందించే ప్రోత్సాహాలు సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు.

ఆధార్ లింక్‌తోనే 'రైతు భరోసా'

విశాలాంధ్ర- తాళ్లూరు : రైతు భరోసా పథకం ద్వారా నగదు జమ కాని వారు వెంటనే బ్యాంకులో ఆధార్ లింక్ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి ప్రసాద్ రావు అన్నారు. తూర్పు గంగవరం గ్రామంలో ఆయన రైతులనుదేశించి మాట్లాడుతూ మండలంలో 99 మంది బ్యాంకు ఖాతాలకు ఆధార్ లింక్ కాకపోవడం వల్ల నగదు జమ కాలేదని బ్యాంకుకు వెళ్లి ఆధారు లింకు చేయించుకోవాలని ఆయన తెలిపారు. యూనియన్ బ్యాంక్ మేనేజర్ కె లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ బ్యాంకులో ఖాతా ఉండి ఆధార్ లింక్ కాకపోవడం వల్ల రైతు భరోసా నిధులు జమ కాలేదని వారు వెంటనే తమ బ్యాంకు పుస్తకం, ఆధార్ కార్డు, ఫోనుతో బ్యాంకులో సంప్రదించి లింక్ పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన వైద్యాధికారి

విశాలాంధ్ర-తాళ్లూరు : మండల కేంద్రమైన తాళ్లూరులోని ప్రభుత్వ ప్రాథమిక వైద్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ ఎస్.కె ఖాదర్ మస్తాన్ బి శుక్రవారం మాధవరం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. ఆమె విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాలలో అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన పదార్థాలను రుచి చూచి మెనూ ప్రకారం భోజన పదార్థాలు అందిస్తున్నట్లు, భోజన పదార్థాలు నాణ్యమైన రీతిలో, రుచికరంగా ఉన్నట్లు ఆమె గుర్తించి మధ్యాహ్న భోజన పథకం అమలుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల హెచ్ వి కోటేశ్వరి, ఎం ఎల్ హెచ్ పి షైనీ, ఎంపీహెచ్‌ఏ అంజిరెడ్డి, ఆశ వాలంటీర్లు సుభాషిణి, అనూష, సౌజన్య, 104 ప్రత్యేక వాహన డీఈవో నిరంజన్, పైలట్ రవి వర్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'దళిత సేన'కు కదలిరండి

విశాలాంధ్ర-తర్లుపాడు : రాష్ట్ర ప్రభుత్వం దళితుల పట్ల చూపుతున్న ఆదరాభిమానాలు వారికి చేసిన అభివృద్ధి కార్యక్రమాలపై మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కేపీ నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీన వెలుగు కార్యాలయంలో నియోజకవర్గస్థాయిలో దళిత సభను ఏర్పాటు చేయనున్నట్లు తర్లుపాడు మండల వైఎస్ఆర్పిపి కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు తెలిపారు. అందులో భాగంగా మండలంలోని సీతానాగులవరం, సూరేపల్లి, కేతగుడిపి, జగన్నాధపురం, తుమ్మల చెరువు గ్రామాల్లోని దళితవాడలలో మండల ఎంపీపీ ఎస్ భూలక్ష్మిసుబ్బారెడ్డిలు, మురారి వెంకటేశ్వర్లు పర్యటించారు. ఈ కార్యక్రమంలో రాగసముద్రం వైస్ సర్పంచ్ శాంతారావు, దళిత సేన నాయకులు రెడ్డి పోగు గురవయ్య, బూదాల సతీష్, ఎనిబెర కిషోర్ కుమార్, కురాటి చెన్నకేశవులు, రోజ్‌పవన్, కేతగుడిపి గ్రామ సర్పంచ్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో చేసే ప్రార్థన దేవుడు అంగీకరిస్తాడు

సువార్తికులు డీపీ యేసయ్య

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : విశ్వాసము కలిగి భక్తి శ్రద్ధలతో చేసే ప్రార్థనను దేవుడు అంగీకరిస్తాడని, సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేయాలని చర్చ్ ఆఫ్ క్రైస్ట్ ఇవాంజలిస్ట్ డిపి యేసయ్య అన్నారు. పెద్దదోర్నాల మండలం చిన్న దోర్నాలగ్రామంలో శుక్రవారం పెద్దదోర్నాల మండల క్రిస్టియన్ఇవాంజలిస్ట్స్ పాస్టర్స్ వెల్ఫేర్ సొసైటీ సహవాస సమావేశం జరిగింది. ఈ సమావేశానికి యూనియన్ అధ్యక్షుడు తంగిరాల యాకోబు అధ్యక్షత వహించారు. చర్చ్ ఆఫ్ క్రైస్ట్ ఇవాంజలిస్ట్ డిపి యేసయ్య మాట్లాడుతూ దేవుని చిత్తానికి విరోధముగా ప్రార్థించే ప్రార్థనలను దేవుడు అంగీకరించడని వివరించారు. మండలకార్యదర్శి దర్శనం యోహాను మాట్లాడుతూ వాక్యము ప్రకటించటం సువార్తికుల బాధ్యతని, శ్రమలు సంభవించకుండా ఉండాలంటే పిలవబడిన సువార్తికులు బోధించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సమావేశంలో పెద్దదోర్నాలమండల ఇవాంజలిస్ట్స్ పాస్టర్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సువార్తికునిగా విశేషసేవలు అందిస్తున్న వై.చెర్లోపల్లి గ్రామానికి చెందిన సీనియర్ సువార్తికులు శాంతి వర్ధన్‌ను ఘనముగా సత్కరించారు.

మిట్టపాలెంను స్వతంత్ర సంఘంగా గుర్తించిన బాప్టిస్ట్ ఫీల్డ్

విశాలాంధ్ర-త్రిపురాంతకం : నేటినుండి త్రిపురాంతకం మండలంలోని మిట్టపాలెం సంఘాన్ని స్వతంత్ర సంఘంగా బాప్టిస్ట్ ఫీల్డ్ గుర్తించిందని మార్కాపురం బాప్టిస్ట్ ఫీల్డ్ ప్రెసిడెంట్ జాన్ బాబు అన్నారు. ఈసందర్భంగా మిట్టపాలెం గ్రామంలో ఫీల్డ్ అసోసియేషన్ సమేవేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం మిట్టపాలెం గ్రామ సంఘ కాపరి వై జాన్ అధ్వర్యంలో ఫీల్డ్ పేసిడెంట్ జాన్‌బాబు అధ్యక్షత జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పాల్గొన్న అసోసియేషన్ ఆఫ్ తెలుగు బాప్టిస్ట్ చర్చేస్ జనరల్ సెక్రెటరీ బొంత సామేల్ సర్జన్ మాట్లాడుతూ సంఘ యొక్క ప్రాదాన్యతను వివరించారు. అనంతరం అసోసియేషన్ ఆఫ్ తెలుగు బాప్టిస్ట్ చర్చేస్ ట్రెజరర్ ఏసుబాబు మాట్లాడుతూ సంఘం యొక్క విశిష్టత, సంఘం పాటించవలసిన విధానాలు వివరించారు. అసోసియేషన్ ఆఫ్ తెలుగు బాప్టిస్ట్ చర్చేస్ ప్రెసిడెంట్ కెజె విజయ కుమార్ మాట్లాడుతూ ఈ మిట్ట పాలెం సంఘం నేటినుండి స్వతంత్ర సంఘంగా ప్రకటిస్తునట్లు ఆయన తెలిపారు. గతంలో ఈసంఘం రామసముద్రం అనుబంధ సంఘంగా ఉండేదని ఆయన తెలిపారు. అంతరం ఈమిట్టపాలెం సంఘం తెలుఫు బాప్టిస ఫీల్డ్ సంబందించినదిగా గుర్తింపు, హక్కు పత్రాన్ని సంఘ పెద్దలకు అందజేసారు. అనంతరం మార్కాపురం ఫీల్డ్ అసోసియేషన్ అధ్యక్షుడు జె జాన్ బాబు ప్రతి నెల పాస్టర్లకు అందించే గౌరవ వేతనం అందించడం జరిగింది. ఈ గౌరవ వేతనం తెలుగు బాప్టిస్ట్ చర్చ్ సంఘాలలో పరిచర్య చేస్తున్న 30 మందికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఫీల్డ్ ట్రెజరర్ వెంకటయ్య, కరస్పాండెంట్ బి జాన్, వైస్ ప్రెసిడెట్ బి జాన్, జి సి మెంబెర్ కె స్టీవెన్ సంఘ పెద్దలు, అన్నిగ్రామల నుండి వచ్చిన రాయబారులు పాల్గొన్నారు.

టీడీపీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం

విశాలాంధ్ర-సంతనూతలపాడు : సంతనూతలపాడు నియోజకవర్గ టిడిపి విస్తృత స్థాయి సమావేశం ఒంగోలులోని బృందావనం ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో ఆర్ టి ఎస్ (రియల్ టైం స్ట్రాటజీ) మరియు ఓటర్ల పరిశీలన అవగాహన సదస్సును నిర్వహించారు. రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో బూత్ గ్రామస్థాయి నాయకులు ఎలా పని చేసి విజయం సాధించాలో సమావేశంలో కార్యకర్తలకు అవగాహన కల్పించారు. సమావేశానికి ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమావేశంలో సంతనూతలపాడు మాజీ ఎమ్మెల్యే టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బియన్ విజయ్ కుమార్, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, కొండపి ఎమ్మెల్యే డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దామచర్ల సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి ఎస్ రాజశేఖర్, బాపట్ల పార్లమెంటు అధికార ప్రతినిధి ఎం వీరయ్య చౌదరి, ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి వి గోవిందయ్య, బాపట్ల పార్లమెంట్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రంపతోటి అంకారావు, టిడిపి సీనియర్ నాయకులు బొమ్మినేని రామాంజనేయులు, వివిధ మండలాల అధ్యక్షులు ఎం హరిబాబు, ఎం జయంతిబాబు, జి రాఘవరావు, టి మనోజ్‌కుమార్, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

'ఈ-పంట' నమోదును తప్పనిసరిగా చేయించుకోవాలి

విశాలాంధ్ర-సంతనూతలపాడు : వ్యవసాయ శాఖలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలను పొందాలంటే రైతులు ఈ పంట నమోదును తప్పక చేయించుకోవాలని ఒంగోలు వ్యవసాయ సహాయ సంచాలకులు బి రమేష్ బాబు అన్నారు. మండలంలోని మంగమూరు ఆర్.బి.కెలో శుక్రవారం జరిగిన గ్రామ వ్యవసాయ సలహా మండలి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ఆర్‌బికే కేంద్రాలలో ఉన్న టీవీల ద్వారా వ్యవసాయ సంబంధిత సాంకేతిక పరిజ్ఞానాన్ని వీక్షించే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రాయితీపై రైతులకు ఇచ్చే శనగ విత్తనాలను పంపిణీ చేశారు. సమావేశంలో మండల వ్యవసాయ అధికారి పి పావని గ్రామ వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పాలపర్తి శ్రీనివాసరెడ్డి ఏఈఓ సుబ్బారెడ్డి విహెచ్ఏ సౌజన్య పాల్గొన్నారు.

ఉచిత న్యాయ సలహాలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-గిద్దలూరు : కక్షిదారులు న్యాయవాదులు ఇచ్చే ఉచిత వాదనలు సద్వినియోగం చేసుకోవాలని న్యాయవాది ఎం కొండయ్య యాదవ్ అన్నారు. మండలంలోని ముండ్లపాడు గ్రామ సచివాలయంలో శుక్రవారం న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయ వాది ఎం.పిచ్చయ్య యాదవ్ మాట్లాడుతూ ఆజాధికా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా సుప్రీంకోర్ట్ అదేశాల మేరకు దేశవ్యాప్తంగా అన్ని కోర్టుల పరిధిలో ఉన్న నిస్సహాయులకు ఉచిత న్యాయం అందేలా చూడాలనే సంకల్పంతో న్యాయ విజ్ఞాన సదస్సులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.సమాజంలోని ఏ పౌరుడు ఆర్ధిక కారణాల మూలంగా, మరే ఇతర బలహీనతల మూలంగా గాని, న్యాయాన్ని పొందే అవకాశాలను కోల్పోకూడదని, ఉచిత న్యాయ సహయనికి అర్హులు షెడ్యూల్ కులము, షెడ్యూల్ తెగకు చెందిన వ్యక్తులు,మానవ అక్రమ రవాణా బాధితులు, భిక్షాటన చేయు వ్యక్తులు,స్త్రీలు, పిల్లలు, మతిస్థిమితం లేని, హింసాకాండకు, కుల వైషమ్యాలకు గురవుతున్న వ్యక్తులు ఉచిత న్యాయసహాయనికి అర్హులని తెలిపారు. ఉచితన్యాయ సహాయాన్ని పొందటం కొరకు 1500 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చని తెలిపారు. అనంతరం సబ్ జైల్ నందు జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయవాది డి సిద్దయ్య ఖైదీలతో మాట్లాడి జైల్లో గల సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వి.ఆర్.ఓ. వి.వి.రమణ, వాటర్ షెడ్ చైర్మన్ కలువా సుబ్బారావు, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూధనరావు, మహిళ పోలీస్ బి పావని, జైల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు

విశాలాంధ్ర-బేస్తవారిపేట : మండలంలో ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని తహశీల్దార్ కె. శాంతి అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన బీఎల్వోలు, ఉపాధ్యాయుల సమావేశంలో ఆమె మాట్లాడారు. బీఎల్వోలు ఇంటింటికి తిరిగి ఎమ్మెల్సీ ఓటు కోసం దరఖాస్తు చేసుకున్న వారిని విచారించి, ఓటర్ల నమోదులో అవకతవకలకు తావు లేకుండా చూడాలన్నారు. ఉపాధ్యాయుల ఓటర్ల నమోదు తక్కువగా ఉందని, ప్రతి ఉపాధ్యాయుడు ఓటర్ నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చెన్నకేశవరెడ్డి, ఎంఈఓ జింకా వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, బీఎల్వోలు పాల్గొన్నారు.

టీఎంఆర్ సంపూర్ణ దాణాతో ఆరోగ్యకరమైన పాల ఉత్పత్తి

సభలో మాట్లాడుతున్న మాజీ డైరెక్టర్ సోమశేఖర్

విశాలాంధ్ర-తాళ్లూరు : ఆరోగ్యకరమైన పాల ఉత్పత్తికి టిఎంఆర్ సంపూర్ణ దాణ ఎంతో ఉపకరిస్తుందని ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని మాధవరం గ్రామంలో శుక్రవారం ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కృషి ఎంటర్ప్రైజెస్ ద్వారా పశు పోషణలో ఉపయోగపడే న్యూట్రిచ్ టిఎంఆర్ సంపూర్ణ దాణా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో తాళ్లూరు మండల ప్రాంతంలో పాడి రైతులు తమ పాడి పశువులకు బీరు పొట్టు, లిక్విడ్ తదితర వాటిని అందిస్తూ పాల ఉత్పత్తిని పెంచడానికి ప్రయత్నం చేస్తున్నారని దీనివల్ల పశువుల ఆరోగ్యం చెడటమే కాక పునరుత్పత్తి శక్తి తగ్గుతూ చివరికి అనారోగ్యకరమైన పాల ఉత్పత్తిని ప్రపంచానికి అందించవలసి వస్తుందని, దీనిని గమనించి ఆరోగ్యకరమైన పాల ఉత్పత్తిని సాధించడానికి అధిక పోషక విలువలు మినరల్స్ కలిగిన టిఎంఆర్ సంపూర్ణ దాణా మృతాన్ని పరిచయం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. విశ్వ ఆగ్రోటెక్ సీఈవో సుభాష్ బైరా మాట్లాడుతూ విటమిన్లు, మినరల్స్ సంపూర్ణంగా కలిగివున్న, జర్మన్ మిక్సింగ్ టెక్నాలజీతో తయారుచేసిన ఈ దాణామృతం నేడు పశువులకు ఎంతో అవసరమని అన్నారు. పశుసంవర్ధక శాఖ మాజీ డైరెక్టర్ డాక్టర్ సోమశేఖరం మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో అధిక పాల దిగుబడిని పొందాలంటే అందరూ మెచ్చిన విశ్వ ఆగ్రోటెక్ ద్వారా తయారైన న్యూట్రిచ్ టిఎంఆర్ సంపూర్ణ దాణామృతం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. పలువురు రైతులు నూతన పశువుల దాణ వల్ల ఉపయోగాన్ని వివరించారు. తదుపరి ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు అతిథులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. తదుపరి నూతన పశువుల దాణామృతాన్ని రైతులకు ప్రదర్శనగా ఉంచి అందుబాటులోకి తెచ్చారు.

15వ ఆర్థిక సంఘం నిధులలో సర్పంచులకు అవకాశం ఇవ్వండి

సూపరింటెండెంట్ అబ్దుల్ రహీంకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామ సర్పంచ్‌లు

విశాలాంధ్ర-తర్లుపాడు : 15వ ఆర్థిక సంఘ నిధులను మాకే కేటాయించాలని మండలంలో సర్పంచ్లందరూ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సూప రెంటెండెంట్ అబ్దుల్ రహీం కు రెండు రకాల వినతిపత్రం అందజేశారు. ఈ సందరేగా వారందరూ సంయుక్తంగా మాట్లాడుతూ మండలంలోని 16 పంచాయతీల సర్పంచులకు కేంద్ర ప్రభుత్వం నుండి విడుదలైన 15వ సంఘ ఆర్థిక నిధులను వారి ప్రమేయం లేకుండా నిధులనన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం ఖాతాలోకి మరలించుకోవడం జరిగింది. దీంతో సర్పంచులందరూ ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా మన్నారు. అంతేకాక సర్పంచ్ అందరూ పదవి బాధ్యతలు చేపట్టి సుమారు 20 నెలలుకావస్తుంది, ఇప్పటికే గ్రామ సర్పంచు లందరూ ఎంతో ఉత్సాహంగా తమ హయాంలో మంచి పేరు సంపాదించుకోవాలని వారిశక్తిని మించి లక్షల రూపాయలలో అప్పులు చేసి గ్రామ ప్రజలకు అన్ని రకాల మౌలిక వసతులను కల్పిస్తున్నా మన్నారు, ఇప్పటికే సీసీ చార్జీలు, విద్యుత్ పాత బకాయిలంటూ నిధులను కా జేయడం జరిగింది. మరల ఇటీవల విడుదలైన 15వ ఆర్థిక సంఘం నిధులలో క్లాప్ మిత్ర, షెడ్ మిత్రలకు జీతాలు పంచాయతీలే చెల్లించాలని నిబంధనలు జారీ చేయడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలో పంచాయతీ తరపున వినియోగించుకునే మోటార్లకు, వీధిలైట్లకు మీటర్లుపెట్టి అక్రమ కనెక్షన్ తగ్గించినట్లయితే విద్యుత్ బిల్లులు పంచాయతీకి తగ్గుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో వినియోగించుకున్న పాత విద్యుత్ బకాయిలను మేము చెల్లించమని, మా పీరియడ్లో ఉపయోగించు కున్న విద్యుత్ బకాయిలను మాత్రమే రెండు విడతలగా చెల్లించేందుకు సుముఖతను వ్యక్తం చేశారు. ఇప్పటికేపార్టీ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మండలంలోని గ్రామ సర్పంచ్‌లందరు చేసిన అభివృద్ధి పనులకు నిధులు మంజూరు గాక ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని సర్పంచులం దరూ అధికారి ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. మీ ద్వారా సంబంధిత జిల్లా ఉన్నతాధికారులకు తెలియపరచి మాకు న్యాయం చేయాలని వారందరూ ముక్తకంఠంతో తెలిపారు. తాడివారిపల్లి గ్రామ సర్పంచ్ జె.జాన్ రత్నం, జగన్నాథపురం గ్రామ సర్పంచ్ గంటా వెంకటరెడ్డి, మీర్జా పేట గ్రామ సర్పంచ్ డి.పెద్ద మీరయ్య, కేత గుడి పి సర్పంచ్ డి పెద్ద మస్తాన్, చెన్నాడి రెడ్డిపల్లె గ్రామ సర్పంచ్ ఎం సుబ్బమ్మ, రాగసముద్రం సర్పంచ్ టి రమణరెడ్డి, తుమ్మలచెరువు గ్రామ సర్పంచ్ ఎస్‌కే షాజహాన్, ఎస్.కె రసూల్, నాగేళ్ల ముడుపు గ్రామ సర్పంచ్ తిరుమల పెద్ద సుబ్బమ్మ, టి.అంజయ్య, మండల సింగిలిబిడ్డ అధ్యక్షుడు కుందురు సత్యనారాయణరెడ్డి. వై.రామిరెడ్డిలు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి వైద్య సేవలు

కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

జిల్లా కలెక్టర్‌కి సమస్యలు వివరిస్తున్న ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్‌రెడ్డి, సర్పంచి చప్పిడి వరలక్ష్మి

విశాలాంధ్ర-పామూరు : గ్రామంలో ప్రతి ఇంట్లో ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని మోపాడు సచివాలయంలో ఏర్పాటు చేసిన ఫ్యామిలీ ఫిజీషియన్ క్యాంపును దినేష్ కుమార్ పరిశీలించారు. గ్రామంలో ప్రజలకు అందించే వైద్య సేవలను స్థానిక సర్పంచిని, వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకోవాలన్నారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేయాలన్నారు. మెరుగైన వైద్యం అవసరమైన వారిని మండల ప్రాథమిక కేంద్రాలకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు. మందులు కొరత లేకుండా చూసుకోవాలన్నారు. కంబాలదిన్నె గ్రామంలో ప్రాథమిక పాఠశాలకు స్థలం కేటాయించాలని, మోపాడు రిజర్వాయర్ కు లస్కర్ ను నియమించాలని, మండల కేంద్రమైన పామురు లో పాత ప్రభుత్వ వైద్యశాల భవనాలను ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు కేటాయించాలని సమస్యలను ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుసేన్‌రెడ్డి కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఉత్తమ సేవలందిస్తున్న రెడ్ క్రాస్ సొసైటీ ఉత్తమ అవార్డు అందుకున్న కలెక్టర్ దినేష్ కుమార్‌కు దినేష్‌కు ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్‌రెడ్డి పుష్పగుచ్చముతో అభినందించి శాలువతో సత్కరించారు. ఆర్డీవో సందీప్ కుమార్, తహసిల్దార్ ప్రసాద్, ఎంపీడీవో వి శ్రీనివాసులు, మండల విద్యాధికారి రవీంద్రనాథ్, జెడ్పిటిసి చప్పిడి సుబ్బయ్య, సర్పంచ్ చప్పిడి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి: కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు : నగరపాలక సంస్థ చేపట్టే అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పక్కాగా పాటించాలని, పనులను ఇంజినీరింగ్ అధికారులు నేరుగా పరిశీలించాలని నగర కమిషనరు కీర్తి చేకూరి అదేశించారు. శుక్రవారం కమిషనరు తమ పర్యటనలో భాగంగా నల్ల చెరువు రోడ్‌లో నిర్మాణంలో ఉన్న రామనామ క్షేత్రం రోడ్ కల్వర్ట్, నిర్మాణం జరిగిన సీసీ డ్రైన్, సంపత్ నగర్ పార్క్‌లోని స్కేటింగ్ రింగ్‌ని అసిస్టెంట్ కలెక్టర్ శివ నారాయణ శర్మతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ రామ నామ క్షేత్రం రోడ్ కల్వర్ట్, మెయిన్ రోడ్‌లో నిర్మాణం చేసిన సీసీ డ్రెయిన్ కొలతలను ఎం.బుక్ ప్రకారం ఉన్నది లేనిది పరిశీలించి, డ్రైన్ నాణ్యతను రీ బౌండ్ హ్యామర్‌తో తనిఖీ చేశారు. పనుల వివిధ స్టేజిలను ఎం.బుక్‌లో రికార్డు చేయాలని, అన్నిదశలలోను జరిగే పనులను ఫోటోలతో ఫైలు మెయింటైన్ చేయాలన్నారు. పనుల్లో నాణ్యతా లోపాలు గుర్తిస్తే కాంట్రాక్టర్‌తో పాటు ఇంజినీరింగ్ అధికారులు, ఎమి నిటి కార్యదర్శులపై చర్యలు తప్పవని హెచ్చ రించారు. టెండర్ పొంది అగ్రిమెంట్ ప్రకారం పనులు పక్కాగా జరగాలని, నిర్దేశిత గడువు లోగా పనులు పూర్తి చేసేలా ఎమినిటి కార్యద ర్శులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. సంపత్ నగర్ పార్క్‌లో ఏర్పాటు చేసిన స్కేటింగ్ రింగ్‌ని పరిశీలించి, చుట్టుపక్కల పరిసరాల పిల్లలకు ఆటవిడుపు కేంద్రంగా పార్కును అభివృద్ధి చేయాలని ఆదేశించారు. స్కేటింగ్ రింగ్‌ని కాంట్రాక్టర్ ద్వారానే మరమత్తులు చేపట్టేలా చూడా లన్నారు. కార్పొరేటర్ నిమ్మల వెంకట రమణ, ఎస్ఈ భాస్కర్, ఈఈ సుందర్రామిరెడ్డి, డీఈఈ రమేష్ బాబు, ఏఈ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

క్షణికావేశంతో కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నం: ఎస్పీ

విశాలాంధ్ర - బాపట్ల : క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాల వల్ల కుటుంబ వ్యవస్థలో సమస్యలు తలెత్తి జీవితాలు చిన్నాభిన్నం అవుతున్నాయని, సమస్యలను రాజీ పరచి కుటుంబ సంబంధాలు మెరుగుపరిచేందుకే ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్నామని జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. చీరాల సబ్ డివిజన్ పరిధిలోని చీరాల 2వ పట్టణ పోలీస్ స్టేషన్ ఆవ రణలో శుక్రవారం ఉదయం ఫ్యామిలీ కౌన్సిల్ సెంటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విలువైన జీవితం కలహాల వల్ల దుర్భర స్థితికి చేరుకుంటుందని ఇరువురు పంతాలు విడనాడి ప్రశాంత వాతావ రణంలో మెలగాలన్నారు. ఆవేశంలో తీసుకునే నిర్ణ యాలు సరైనవి కాదని తెలియచెప్పేందుకే ఫ్యామిలీ కౌన్సిల్ సెంటర్ పనిచేస్తుందన్నారు. నిష్ణాతులైన ఇద్దరు న్యాయ సలహాదారులు, చట్టాలపై అవగాహన కలిగిన మాజీ పోలీస్ అధికారి, ఆరోగ్య సమస్యలతో తలెత్తే వివాదాలను నివృత్తి చేసేందుకు అనుభవం కలిగిన వైద్యాధి కారి స్టేషన్లో విధులు నిర్వహించే పోలీస్ అధికారి ఫ్యామి లీ కౌన్సిల్ సెంటర్లో అందుబాటులో ఉంటారని తెలిపారు. వారంలో రెండు రోజులు పాటు ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ సభ్యులు చీరాల సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్‌లలో కుటుంబ తగాదాలకు సంబంధించి ఫిర్యాదు చేసుకున్న ఇరుపక్షాల వారికి కౌన్సిలింగ్ నిర్వహించనున్నారని చెప్పారు. ఫ్యామిలీ సెంటర్ వల్ల సమస్యలను రాజీపరచి కుటుంబ సంబం ధాలు మెరుగుపరచవచ్చునని తెలిపారు. ఈ కార్యక్ర మంలో చీరాల డీఎస్పీ పి.శ్రీకాంత్, డీసీఆర్బీ డి.ఎస్.పి, జి.లక్ష్మయ్య, స్పెషల్ బ్రాంచ్ సీఐ ఏ.శ్రీనివాస్, చీరాల రెండవ పట్టణ సీఐ జి.సోమశేఖర్, కౌన్సిలింగ్ సెంటర్ కమిటీ సభ్యులు డాక్టర్ సుభాషిని, అడ్వకేట్ దేవ కరుణ కుమారి, నల్లూరి బ్రహ్మం, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల నెరవేర్చిన ఘనత జగన్‌దే: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ఈపూరు : వైసీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాలు-పేదలందరికీ వైఎస్సార్ జగనన్న ఇంటి పట్టాల ద్వారా పేద అక్క చెల్లెమ్మల సొంత ఇంటి కల నెరవేర్చడం సంతోషమని వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని అంగలూరులో గురువారం ఎమ్మెల్యే ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ పేదల సొంతింటి కల నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు.

అవినీతికి తావు లేకుండా పాలన

వలంటీర్ల వ్యవస్థ ద్వారా అవినీతికి తావులేకుండా వైసీపీ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని అన్నారు. శుక్రవారం మండలంలోని అంగలూరులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం బొల్లా మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం నుంచి ఏదైనా లబ్ది పొందాలంటే ప్రజలు రకరకాల సిఫా ర్సులు అవసరమయ్యేవన్నారు. అనంతరం గ్రామంలో నూత నంగా నిర్మించిన గ్రామ సచివాలయాన్ని ప్రారంభిం చారు. వైఎస్ రాజ శేఖర్ రెడ్డి గొప్ప నాయకుడు, ప్రజా సేవకుడని రైతుల కోసం ఆయన ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు తీసు కువచ్చారని, జగన్‌మోహన్ రెడ్డి కూడా తండ్రి స్ఫూర్తి తోనే ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని చెప్పారు. ఏ రాష్ట్రంలో చేయని సంక్షేమ కార్యక్రమాలు చేసి చూపిస్తున్నారని, ఇటువంటి పరిపా లనాధక్షుడు మనకు అవసరమని అన్నారు. కార్యక్రమంలో అధికారులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అయన్నపాత్రుడి అరెస్టు హేయం

- రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి దామచర్ల సత్య

విశాలాంధ్ర-కొండపి : మాజీ మంత్రి, తెదేపా సీనియర్ నేత చింతకాయల అయన్న పాత్రుడును అర్ధరాత్రి అక్రమంగా అరెస్ట్ చేయడం హేయమని దామచర్ల సత్య అన్నారు. ఆయన శుక్రవారం కొండపిలో స్థానిక తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో దామచర్ల సత్య మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం బీసీ నేతల అక్రమ అరెస్టులే ధ్యేయంగా పనిచేస్తూ బీసీ లను చిన్న చూపు చూస్తున్నారని అందుకు నిదర్శనం బీసీ అగ్రనేత అయ్యన్నపాత్రుడు అతని కుమారుడు రాజేష్ లను అక్రమంగా ఆరెస్ట్ చేయడం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండపి మాజీ ఏఎమ్ సి గొర్రెపాటి రామయ్య,రామూర్తినాయుడు, దామా మురళి, కృష్ణారెడ్డి, ఖాయిషా, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ సిబ్బందికి అండగా ఉంటాం

విశాలాంధ్ర-నరసరావుపేట కలెక్టరేట్ : శాంతిభద్రతల పరి రక్షణ కోసం నిత్యం సేవలందించే పోలీస్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలిగిన అధికారులు అండగా ఉంటారని పల్నాడు జిల్లా అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) బిందు మాధవ్ అన్నారు. జిల్లా పరిధిలో అనారోగ్యంతో మృతి చెందిన హెచ్‌సీకే వెంకటేశ్వరరావు, ఏఆర్ హెచ్‌సీ రామావత్ రమణ నాయక్ కుటుంబ సభ్యులకు శుక్రవారం చేయూత పథకం కింద లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ పోలీస్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలిగిన వెంటనే అధికారులను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఆర్ఐ రమణారెడ్డి, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు మాణిక్యాలరావు పాల్గొన్నారు.

రైతులకు 'చింతలపూడి' ఆర్థిక సాయం

విశాలాంధ్ర-గురజాల: గత నెలలో వర్షం కారణంగా పంట నష్టపో యిన రైతులకు చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం అందజేశారు. ట్రస్ట్ అధినేత చింతలపూడి శ్రీనివాసరావు చేపట్టిన హలో నేస్తం- సమస్య మీది పరిష్కారం మనది కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు మండలంలోని పల్లెగుంత గ్రామంలో పర్యటించి వర్షాల కారణంగా జరిగిన పంట నష్టం గురించి రైతులను అడిగి తెలుసుకొని తక్షణ సాయం కింద ప్రతీ రైతుకు రూ.6వేల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా చింతలపూడి శ్రీనివాస రావు మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులకు భరోసాగా తమ సహాయం ఉపయోగపడుతుందన్నారు. రైతుల కోసం చేస్తున్న ఈ కార్యక్రమాన్ని కొంతమంది రాజకీయం చేయాలని చూస్తున్నారని, ప్రస్తుతానికి తాను ఏ రాజకీయ పార్టీలో లేనని తమ ట్రస్ట్ ద్వారానే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నానని తెలిపారు. చింతలపూడి విజయబాబు, కటికం అంకారావు, గమిడి సురేష్, వంకాయలపాటి మల్లయ్య, గ్రామపెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రిటైర్డ్ హెచ్‌ఎం జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-వినుకొండ : స్థానిక నరసరావుపేట రోడ్డు లోని విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం కార్యాలయ ఆవరణలో విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రిటైర్డ్ హెచ్‌ఎం అవ్వారు కోటేశ్వరరావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంఘ సభ్యులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న పలు సేవా కార్యక్రమాల్ని భువనగిరి సుబ్రహ్మణ్యం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాళ్ళ కృష్ణమూర్తి, నాగేంద్రుడు, వైవి సుబ్బయ్య శర్మ, ఎంవి శర్మ, రాఘవయ్య, నాగేశ్వరరావు, శేషయ్య, సుబ్బారావు, దీక్షితులు, శంకరరావు, మస్తాన్, బిపిఎస్ సుందర్రావు తదితరులు పాల్గొన్నారు.

ఏపీఎంగా లక్ష్మీనారాయణ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-దుర్గి : వైఎస్సార్ క్రాంతి పథకం మండల ప్రాజెక్టు దెరెక్టర్‌గా అక్కినపల్లి లక్ష్మీనారాయణ శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు పనిచేసిన జయరావ్ బదిలీపై పిడుగురాళ్ల వెళ్లారు. దీంతో మాచర్లలో సీసీగా పనిచేస్తున్న లక్ష్మీనారాయణ ఇన్‌చార్జ్ ఏపీఎంగా దుర్గికి వచ్చారు.

చర్చి నిర్మాణానికి భూమిపూజ

విశాలాంధ్ర-దుర్గి : మండల పరిధిలోని అడిగొప్పల బోడ్డు రాయి సెంటర్ సమీపంలో నూతనంగా తలపెట్టిన చర్చి నిర్మాణానికి ప్రభుత్వ విప్, జిల్లా పార్టీ అధ్యక్షులు, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి శుక్రవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ భావితరాలకు ఉపయోగపడే విధంగా అన్ని వసతులతో కూడిన నిర్మాణం చేపట్టాలని సూచించారు. చర్చి నిర్మాణానికి రూ.50 లక్షలు నిధులు కేటాయిస్తానని, దీనిలో భాగంగా మొదటి విడతగా రూ.20 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.